ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి

పోతులమడుగు వాగును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి.

- **పోతులమడుగు వాగును పరిశీలించిన కలెక్టర్**

భూత్పూర్, సెప్టెబంర్ 6 : మండలంలోని పోతులమడుగు గ్రామంలోని వాగును జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పరిశీలించారు. శుక్రవారం వాగు ఉధృతంగా పారడంతో సమాచారం తెలుసుకున్న కలెక్టర్ హుటాహుటినా వాగు వద్దకు వెళ్లారు. వాగును పరిశీలించి, ప్రజలు ఎవ్వరూ వాగుకు రాకుండా ప్రమాద సూచికలను ఏర్పాటు చేశారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న ఓటరు పరిశీలన కార్యక్రమాన్ని పరిశీలిస్తూ, గ్రామ పంచాయతి భవనంలోని రికార్డులను పరిశీలించారు. పోతులమడుగు, గోపన్నపల్లి గ్రామాల్లో గ్రామ పంచాయతి సిబ్బంది దోమలు నిల్వ ఉండకుండా ఫాగింగ్ చేయాలని సూచించారు. అనంతరం పట్టణ పరిధిలోని అమిస్తాపూర్ గ్రామంలో బోడమోని చెరువులో పొలాన్ని అక్రమంగా కొందరు ఆక్రమించుకొని మట్టితో కట్టలు కట్టడంతో వాగు నీళ్లు భారీగా నిలవడంతో చెరువుకు ప్రమాదమని అధికారులు గుర్తించడంతో కలెక్టర్ జేసీబీతో మట్టి కట్టలను తొలగింపచేశారు. చెరువులో పొలాన్ని ఆక్రమంగా ఆక్రమిస్తే చట్టపరగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వర్షాలు తగ్గే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజు, ఆర్ఐలు బాలసుబ్రమణ్యం, వెంకటేష్ ఉన్నారు.

బాధితకుటుంబ సభ్యుల పరామర్శ

మృతదేహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల

దేవరకద్ర రూరల్ (కౌకుంట్ల), సెప్టెంబర్ 6 : కౌకుంట్ల మండలం తిర్మలాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సహదేవుడు తల్లి అనంతమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గ్రామానికి చేరుకుని మృతురాలి పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి, సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో మాజీఎంపీపీ హర్షవర్ధన్‌రెడ్డి, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

ధన్వాడ, సెప్టెంబర్ 6 : మండలంలోని మందిపల్లి మాజీ ఎంపీటీసీ ప్రమీలమ్మ కుటుంబ సభ్యుడు భగవంత్‌రెడ్డి ఇటీవల మృతిచెందాడు. శుక్రవారం మాజీఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి బాధిత కు టుంబాన్ని పరామర్శించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, మాజీ స ర్పంచులు నారాయణరెడ్డి, సురేందర్‌రెడ్డి, నాయకులు మురళీధర్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ప్రభాకర్, సునీల్‌రెడ్డి, నర్సింహారెడ్డి, నర్సింహులు, మల్లేశ్‌గౌడ్, శివారెడ్డి తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

పండుగలు ప్రశాంతంగా నిర్వహించాలి

- **శాంతి కమిటీ సమావేశంలో ఎస్పీ యోగేశ్ గౌతమ్**

మాట్లాడుతున్న ఎస్పీ యోగేశ్ గౌతమ్

ఊట్కూర్, సెప్టెంబర్ 6 : వినాయక చ వితి నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉన్ న బీ వేడుకలను కులమతాలకతీతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ అన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్సై కృష్ణంరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన శాంతి కమిటీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. వినాయక విగ్రహాలకు సంబంధించిన సమాచారాన్ని పోలీస్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ చింతరవి, ఎంపీడీవో ధనుంజయగౌడ్, సీఐలు చంద్రశేఖర్, రాంలాల్, మాజీ జెడ్పీటీసీ సూర్యప్రకాశ్‌రెడ్డి, భాస్కర్, కార్యదర్శి శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

నిమజ్జన స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ

మక్తల్, సెప్టెంబర్ 6 : వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జ రుపుకొని మతసామరస్యానికి ప్రతీకగా ని లవాలని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ అన్నారు. మక్తల్ పట్టణంలో చేపట్టే నిమజ్జన స్థలాన్ని జిల్లా పోలీస్ సిబ్బందితో కలిసి శుక్రవారం పరిశీలించారు. కార్యక్రమంలో సీఐ చంద్రశేఖర్, రాంలాల్, ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి, ఎంపీడీవో, తాసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Malkimiyanpally Village కి చెందిన K. Devula Naik S/o K. Ramsingh, aged 43 years, Occ: Govt. Employee, R/o H.No.A-65, Type-III, Railway quarters, Barkathapura, Kachiguda, Hyderabad, now H.No. 4-99, Devabanda thanda, Malkimiyanpally village, Khilla Ghanpur Mandal, Wanaparthy Dist., **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కులుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part and parcel of Open house plot No. 147 part (12 sq. Yards), 149 (148 sq. yards) total extent 160 sq. yards in sy no. 105, situated within the limits of Christianpally, Mahabubnagar.
Bounded by: East: Plot of others, **West:** part of plot no. 147 remaining, **North:** plot no. 149/A, **South:** 20ft wide road

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar,
Mahabubnagar. Cell: 9440330760

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE
★ మహబూబ్‌నగర్, భగీరథ కాలనీ, E/F, 200 చ.గ.ల ప్లాటు అమ్మబడును, కంపౌండ్ వాల్, గేటు కలదు, క్లియర్ టైటిల్ సంప్రదించండి సెల్: 6301465612
NT-MBNR

KIDNY STONES
★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580
NT- 332617

WANTED
★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్దులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331758

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

వరద బీభత్సం

- **అర్ధరాత్రి భారీగా కురిసిన వర్షం**
- **ఉండ్యాలలో నీట మునిగిన ఇండ్లు**
- **నీటమునిగిన పంటలు**
- **పలు గ్రామాల రాకపోకలకు అంతరాయం**

ఉండ్యాల గ్రామంలోని హరిజన్‌వాడలో నీటమునిగిన ఇండ్లు

పస్పులలో తెగిపోయిన కల్వర్టు

ఊట్కూర్, సెప్టెంబర్ 6 : జిల్లా వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. గురువారం రాత్రి మొదలుకొని శుక్రవారం తెల్లవారుజాము వరకు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఊట్కూర్ మండలం పగిడిమర్రి, కొత్తపల్లి, బిజ్వారం గ్రామాలమధ్య వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. మండలంలో ఆయా గ్రామ శివారుల్లో వరి, పత్తి పంటపొలాల్లోకి భారీగా వరదనీరు చేరడంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. భారీ వర్షానికి గాంధీనగర్‌లో నివాసం ఉంటున్న చాకలి శ్రీకాంత్ ఇంటిగోడ అర్ధరాత్రి కూలిపోయింది. ఈ సమయంలో కుటుంబసభ్యులు పక్కగదిలో నిద్రించడంతో ప్రాణాపాయం తప్పింది. పులిమామిడి ఎస్సీ కాలనీలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద వర్షానికి విద్యుదాఘాతంతో రైతు శ్రీనివాస్‌కు చెందిన గేదె మృత్యువాత పడింది.

నీట మునిగిన పంటలు

మరికల్, సెప్టెంబర్ 6 : భారీ వర్షాలకు మండలంలో పంటలు నీట ము నిగాయి. మండల కేంద్రంలోపాటు కన్మనూర్, చిత్తనూర్, పెద్దచింతకుంట, అప్పంపల్లి, పస్పుల గ్రామాల్లో కంది, పత్తి, వరిపంటలు నీటమునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారు.

ఉండ్యాలలో మునిగిన ఇండ్లు

దేవరకద్ర రూరల్ (చిన్నచింతకుం ట), సెప్టెంబర్ 6 : చిన్నచింతకుంట మం డలం ఉండ్యాల గ్రామంలోని హరిజన్‌వాడలోని ఇండ్లలోకి నీరుచేరి అందరూ నిరాశ్రయులయ్యారు. గ్రామచెరువులోకి ఎక్కువ మొత్తం లో వరద రావడంతో అలుగులు దాటి కాలనీలోని ఇండ్లలోకి నీరుచేరాయి.

భారీగా ప్రవాహం..

మాగనూరు, సెప్టెంబర్ 6 : మాగనూరు చిన్నవాగుకు వరద పోటెత్తడంతో బైరంపల్లి, వర్కూర్, నేరడగం, అడవిసత్యారం, కొల్పూర్, మందిపల్లి ప్రధాన రహదారు లైన లోలెవెల్ వంతెనపై నుంచి భారీగా నీరు పారుతుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. అడవిసత్యారం వంతెనపై భారీగావరద పారుతుండడంతో పంచాయితీ ట్రాక్టర్ సహాయంతో పిల్లలను వంతెన దాటిం చారు.

మద్దూర్‌లో అత్యధిక వర్షపాతం..

నారాయణపేట, సెప్టెంబర్ 6 : జిల్లాలోని మద్దూర్ మండలంలో గురువారంరాత్రి అత్యధికంగా 92.2మి.మీ., అత్యల్పంగా కృష్ణ మండలంలో 20.6మి.మీ. వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా దామరగిద్ద మండలంలో 38.4మి.మీ., నారాయణపేట మండలంలో 70.2మి.మీ., ఊట్కూర్‌లో 68.0 మి.మీ., మాగనూర్‌లో 88.6 మి.మీ., మక్తల్‌లో47.0మి.మీ., నర్వ లో 34.4మి.మీ., మరికల్‌లో65.4మి.మీ., ధన్వాడలో 52.2మి.మీ., కోస్గిలో 22.2 మి .మీ. నమోదైంది.

అలుగుపారిన కూచూర్ పెద్ద చెరువు

పూజలు చేస్తున్న నాయకులు

నవాబ్‌పేట, సెప్టెం బ ర్ 6 : మండలంలో ని కూ చూర్ పెద్ద చెరువు సుదీర్ఘకాలం తర్వాత అలుగుపార డంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కట్టపై ఉన్న మైసమ్మదేవత ఆ లయంలో పూజలు చేసిమొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో సంజీవరెడ్డి, భోజయ్యాచారి పాల్గొన్నారు.

ఉధృతంగా వాగులు..

మహమ్మదాబాద్, సెప్టెంబర్ 6 : మండలంలో శుక్రవారం కురిసిన భారీ వర్షానికి మహమ్మదాబాద్ సమీపంలోని ఇబ్రహీంబాద్-మహమ్మదాబాద్ గ్రామాల వద్ద వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. తాండూర్-మహబూబ్‌నగర్‌కు రాకపోకలు నిలిచిపోయాయి.

ఊట్కూర్: గాంధీనగర్ కూలిపోయిన ఇంటి గోడ

ఉండ్యాలలో హరిజన్‌వాడలో నీటమునిగిన ఇండ్లు

ప్రతిజ్ఞ చేస్తున్న నూతన కమిటీ సభ్యులు

పీఆర్‌టీయూ మండల కమిటీ ఎన్నిక

ఊట్కూర్, సెప్టెంబర్ 6: పీఆర్టీయు టీఎస్ మండల కమిటీని శుక్రవారం సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నర్సింహారెడ్డి, జనార్ధన్‌రెడ్డి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కె.గోవర్ధన్, ప్రధాన కార్యదర్శిగా నరసింహారెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా ఫజల్, మహిళా ఉపాధ్యక్షురాలిగా భ్రమరాంబ, కార్యదర్శిగా శ్రీవిద్య, వివిధ విభాగాలకు కన్వీనర్లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు సంఘం నిబంధనలకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎం కుసుమ, నాయకులు శ్రీనివాస్, భాస్కర్, సత్యపాల్, సబాసుల్తానా, ప్రేమకుమారి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మూసాపేట(అడ్డాకుల), సెప్టెంబర్ 6 : బాధిత కుటుంబ సభ్యులను శుక్రవారం అడ్డాకుల మాజీ జెడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి పరామర్శించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త వెంకటేశ్‌గౌడ్ తల్లి మాణిక్యమ్మ అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాజశేఖర్‌రెడ్డి అమెకు నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరమార్శించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదలలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న చంద్రశేఖర్‌గౌడ్‌ను పరమార్శించారు. ఆయనవెంట గ్రామ మాజీసర్పంచ్ జయన్నగౌడ్, నాగరాజు, బాలయ్య పాల్గొన్నారు.

అలుగులో పూజలు చేసిన చైర్మన్

భూత్పూర్,సెప్టెంబర్ 6 : గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పట్టణ కేంద్రంలోని ఊరకుంట, కథల్‌ఖాన్ చెరువులు అలుగు(మత్తడి) పారాయి. శుక్రవారం మున్సిపాలిటీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ కథల్‌ఖాన్ చెరువులో పసుపు-కుంకుమలు, పూలు జల్లి, కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్తూర్ నారాయణగౌడ్, బీఆర్ఎస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రాకపోకలకు అంతరాయం

ఇబ్రహీంబాద్ వద్ద ఉన్న అలుగు దాటిస్తున్న యువకులు

కింద పడ్డ బైకును తీస్తున్న దృశ్యం

తాండూరుకు వేళ్ళె లారీలను అపిన దృశ్యం

హన్వాడ, సెప్టెంబర్ 6 : మహబూబ్‌నగర్-తాండూరు వెళ్లే ఇబ్రహీంబాద్ వాగుపై నిర్మిస్తున్న బ్రి డ్జివద్ద రాత్రి కురిసిన భారీ వర్షాని కి వాగు ఉధృతంగా పారడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఇబ్రహీంబాద్, పుల్పోనిపల్లి గ్రామాలమ ధ్య అలుగుప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. అలుగు నుంచి బైక్‌పై ఓ వ్యక్తి వెళ్తుండగా, కిందపడడంతో పలువురు యువకులు వెంటనే వెళ్లి కాపాడారు.

రవాణా బంద్

ఉధృతంగా ప్రవహిస్తున్న మన్నేవాగు

ధన్వాడ, సెప్టెంబర్ 6 : మండలంలో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ఎంనోనిపల్లి మన్నేవాగు ఉధృతంగా పారడంతో మంత్రోనిపల్లి, గున్ముక్ల, ఎంనోనిపల్లి గ్రామల నుంచి ధన్వాడకు రాకపోకలు నిలిచిపోయాయి. ధన్వాడ కు వెళ్లాలంటే మరికల్ మీదుగా రావాల్సి వస్తున్నది. కంసాన్‌పల్లి, ధన్వాడ పెద్దచెరువు కింద పంటలు నీటమునిగాయి. నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30వేలు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతులు శంకర్, శ్రీనివాస్‌రెడ్డి కోరారు.

ధన్వాడలో నీట మునిగిన వరి పంట

కంసాన్‌పల్లీలో దెబ్బతిన్న పత్తి పంట

ఎమ్మెల్యే జీఎంఆర్‌ను పరామర్శిస్తున్న మాజీమంత్రి, ఎమ్మెల్యేలు

ఎమ్మెల్యేను పరామర్శించిన మాజీ మంత్రి

దేవరకద్ర రూరల్(చిన్నచింతకుంట),సెప్టెంబర్ 6 : దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి తండ్రి కృష్ణారెడ్డి గురువారం అనారోగ్యంతో మృతిచెందారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, సీనియర్ నాయకులు శివకుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపిక

ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న గోపాలం

మాగనూరు/కృష్ణ, సెప్టెంబర్ 6 : రాష్ట్రస్థాయి సై క్లింగ్ పోటీలకు మాగనూరు ప్రతిభ విద్యానికేతన్ పాఠశాల, కృష్ణ మండలం గుడెబల్లూరు మేరీమెమోరియల్ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు కరస్పాండెంట్లు మధుసూదన్, వెంకటేశ్, జగ్గారెడ్డి శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గోపాలం ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన పోటీల్లో శృతి, లావణ్య జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానం పొందారని, అలాగే త్రివేణి, సింధూజ, పల్లవి కాల్పియా బేగం రాష్ట్రస్థాయి ఖేలోఇండియా సైక్లింగ్ పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన వారికి ఈనెల 14, 15 తేదీల్లో నిజామాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. బాలికలను జిల్లాప్రధాన కార్యదర్శి గోపాలం అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మహేశ్వరి, కరస్పాండెంట్ మధుసూదన్, వెంకటేశ్, జగ్గారెడ్డి, పీఈటీ రాజు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

హన్వాడ, సెప్టెంబర్ 6 : మండలంలోని ఇబ్రహీంబాద్‌కు చెందిన కతలి కృష్ణయ్య అనారోగ్యంతో శుక్రవారం తెల్లవారుజామున మృతిచెందాడు. అంత్యక్రియల కోసం బీఆర్ఎస్ మాజీ జెడ్పీటీసీ నరేందర్ రూ.10వేలు, అలాగే ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి రూ.10వేలను కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వసంత శ్రీనివాసులు, మాజీ ఉప సర్పంచులు నారాయణరెడ్డి, గోపాల్, సంజీవ్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే నిరహార దీక్షలు

కృష్ణ, సెప్టెంబర్ 6 : మండలంలోని ముడుమాల్‌లో దళితులను అవమానించి పెళ్లిని అడ్డుకున్న చక్రపాణిపై కేసు నమోదు చేసి దాదాపు 15రోజులు గడుస్తున్నా అరెస్టు చేయకపోవడం సరికాదని దళిత సంఘాల నాయకులు ఆరోపించారు. శుక్రవారం చక్రపాణిని అరెస్ట్ చేయాలని రిలే నిరహార దీక్షలు కొనసాగించారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలి

జడ్చర్ల, సెప్టెంబర్ 6 : జడ్చర్లలోని డాక్టర్ బీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల ఖాళీల భర్తీ కోసం దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ సుకన్య శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. హిస్టరీ, పొలిటికల్ సైన్స్, ఉర్దూ, ఫిజిక్స్, జువాలజీ బోధించేందుకు అధ్యాపకులు కావాలన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 11న సాయంత్రం 5గంటల్లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈనెల 12వతేదీన ఉదయం 10గంటలకు ఇంటర్వ్యూ ఉంటుందని, ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

బాలానగర్, సెప్టెంబర్ 6 : గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందిన ఘటన శుక్రవారం జాతీయ రహదారిపై రాజాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్సై రవి కథనం ప్రకారం.. ముదిరెడ్డిపల్లి సమీపంలోని బంగారు మైసమ్మ ఆలయం శివారులో గుర్తు తెలియని వ్యక్తి(45) మృతదేహాన్ని గుర్తించిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్సై మృతదేహం సమీపంలో వాహనం అద్దాలు పడి ఉన్నాయని, వాహనం ఢీకొని మృతి చెంది ఉంటాడని తెలిపారు. పోస్టుమార్టం కోసం మృతదేహన్ని జడ్చర్ల దవాఖానకు తరలించారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు 8712659347 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

హన్వాడ, సెప్టెంబర్ 6 : మండలంలోని గొండ్యాలకు చెందిన సాకలి వెంకన్న(65) కొన్నాళ్ల నుంచి మతిస్థిమితం లేకుండా తిరుగుతున్నాడు. శుక్రవారం రాత్రి మండలంలోని వేపూర్ సమీపంలో వరిపంటలో ప్రమాదవశాత్తు పడి మృతిచెందాడు. కుటుంబ సభ్యులకు విషయం తెలిసి మృతదేహన్ని స్వగ్రామానికి తీసుకెళ్లారు.

నేడు కొలువుదీరనున్న గణనాథులు

దేవరకద్ర, సెప్టెంబర్ 6 : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో వాడవాడల్లో శనివారం గణనాథుల ప్రతిష్ఠాపనకు మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం నుంచి ట్రాక్టర్, ఆటోలల్లో ఆయా గ్రామాలకు తీసుకెళ్తున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులు మండపాలను సర్వాంగ సుందరంగా తయారు చేశారు. దేవరకద్ర, మహబుబ్‌నగర్ నుంచి గణనాథులను తీ సుకొచ్చి ప్రత్యేక పూజలు చేశారు.

ముస్తాబవుతున్న మండపాలు

బాలానగర్, సెప్టెంబర్ 6 : వినాయక నవరాత్రులకు ఉమ్మడిబాలానగర్ మండలంలోని వివిధ గ్రామాల్లో మండపాలు ముస్తాబవుతున్నాయి. శనివారం నుంచి నవరాత్రి ఉత్సవాల కోసం యువకులు ఉత్సాహంగా మండపాలను సిద్ధం చేస్తున్నారు.



అడ్డాకులలో మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న నాయకులు

బాలానగర్‌లో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్న సభ్యులు

మట్టిగణపతి విగ్రహాల పంపిణీ

బాలానగర్, సెప్టెంబర్ 6 : కాలుష్య రహితమైన మట్టి గణపతులకు పూజ చేయాలనే సంకల్పంతో బాలానగర్‌లో మట్టిగణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్నారు. శనివారం చవితి సందర్భంగా శుక్రవారం మట్టిగణపతి విగ్రహాలను పంపిణీ చేశారు.

పాలమూరులో ద్వారకామాయి బాబా ఆలయంలో మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు.

మట్టి ప్రతిమల పంపిణీ

జడ్చర్ల, సెప్టెంబర్ 6 : వినాయకచవితిని పురస్కరించుకుని జడ్చర్ల ఆర్యవై శ్య సంఘం ఆధ్వర్యంలో మట్టివినాయక ప్రతిమలను శుక్రవారం పంపిణీ చేశారు. కన్యకా సరమేశ్వరీదేవి ఆలయంలో సంఘం జిల్లా అ ధ్యక్షుడు రామ్మోహన్, మండలాధ్యక్షుడు రామకృష్ణ అందజేశారు. గణేశ్ సహకారంతో వెయ్యి మట్టివిగ్రహాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాండయ్య, గణేశ్, కిశోర్ ఉన్నారు.

పర్యావరణాన్ని కాపాడుదాం

మహబూబ్‌నగర్ అర్బన్, సెప్టెంబర్ 6 : జిల్లాకేంద్రంలోని బాలుర జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారం సుప్రభాత్ హెల్త్‌క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో జిల్లాకన్వీనర్ పాండురంగం తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతులు ప్రతిష్ఠించాలి

నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 6 : ప్రతిఒక్కరూ మట్టి గణపతులను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని కాపాడాలని కౌన్సిలర్ రాజేశ్వరి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 15వవార్డులో మట్టి వినాయక విగ్రహాలను ఆమె పంపిణీ చేశారు. అదేవిధంగా శక్తిపీఠంలో శాంతానంద్ పురోహిత్ మట్టివిగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డుఅధికారి జ్యోతి, జ్యోతిర్మయి, హైమావతి, ఆర్‌పీలింగమ్మ పాల్గొన్నారు.

ఇంటింటా మట్టి గణపతిని పూజిద్దాం

మూసాపేట(అడ్డాకుల), సెప్టెంబర్ 6 : పర్యావరణ హితం ఇంటింటా మట్టివినాయకులను ప్రతిష్ఠించి పూజిద్దామని సింగిల్‌విండో చైర్మన్ జితేందర్‌రెడ్డి కోరారు. అడ్డాకులలో శుక్రవారం మట్టివినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మట్టివినాయకులను తయారు చేయించినటు తెలిపారు. కార్యక్రమంలో మా జీఎంపీటీసీ రంగన్నగౌడ్, మాజీమండల కోఆప్షన్ ఖాజాగోరి పాల్గొన్నారు.

మట్టిగణపతులను ప్రతిష్ఠించాలి

పాలమూరు, సెప్టెంబర్ 6 : జిల్లా కేంద్రంలోని ద్వారకమాయి సాయిబాబా మందిరంలో శుక్రవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అశోక్‌కుమార్, గోవర్ధన్‌చారి, ప్రసాద్, సుదర్శన్ యాదవ్, బుచ్చిబాబు, లక్ష్మీనారాయణ, చంద్రకాంత్‌రెడ్డి, రవికుమార్, సంజీవ్, చిన్నయ్య, శ్రీహరి పాల్గొన్నారు.